
www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 8 జనవరి 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు






ఎంఎల్సీ ఎన్నికల ఓటరు జాబితాపై

అభ్యంతరాలు తెలపండి..!

డిఆర్ఓ నారాయణమ్మ



మాట్లాడుతున్న డిఆర్ఓ నారాయణమ్మ

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో పట్టభద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి నియోజ కవర్గాల ఓటర్ల జాబితా పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని జిల్లా రెవెన్యూ అధికారి సి. వెంకటనారాయణమ్మ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. శనివారం నగరంలోని కలెక్టరేట్ ఎస్ ఆర్ శంకరన్ వీసీ హాల్లో ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్ట భద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి నియోజ కవర్గాల ఓటర్ల జాబితా తయారీ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి కెవిఎన్ చక్రధర్ బాబు ఆదేశాల మేరకు డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. డిఆర్ఓ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం షెడ్యూలు ప్రకారం జిల్లాలో పట్టభద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి నియోజకవర్గాల జాబితాను గత ఏడాది డిసెంబర్ 30వ తేదీన ప్రచురించినట్లు తెలిపారు. ఆ జాబితా ప్రకారం జిల్లాలో 1,03, 969 మంది పట్టభద్రుల నియోజ కవర్గానికి, 7713 మంది ఉపాధ్యాయుల నియోజ కవర్గానికి ఓటర్లుగా నమోదు చేసుకున్నారని తెలిపారు. ఓటర్ల జాబితా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశామని, అందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఫారం-7 లోను, చేర్పులు మార్పులు ఉంటే ఫారం-8లోను దరఖాస్తులు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జి నగర కమిషనర్ డి హరిత, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్డిఓలు ఏ మలోల, సీనా నాయక్ కరుణ కుమారి, వైసిపి ప్రతినిధి మురళీధర్ రెడ్డి, టిడిపి ప్రతినిధి చేజెర్ల వెంకటేశ్వర్ రెడ్డి,బిజెపి ప్రతినిధి కాళేశ్వరరావు, సిపిఎం ప్రతినిధి మోహన్ రావు, సిపిఐ ప్రతినిధి సిరాజ్, బిఎస్పి ప్రతినిధి బి రాజా,ఎన్ సి పి ప్రతినిధి శేఖర్ పాల్గొన్నారు.

'నాన్న కావాలి'..!

'నాన్న కావాలి..ఆయన ఆస్తులు వద్దు..రాజకీయ వారసత్వం వద్దు..నేను ఆయన కుమారుడినే నావద్ద ఆధారాలున్నాయి...డిఎన్ఎ పరీక్షకు సిద్ధంగా ఉన్నా' అంటూ శివచరణ్రెడ్డి అనే యువకుడు బయటకు వచ్చాడు. శనివారం బహిరంగ లేఖ రాశారు. ఉదయగిరి ప్రాంతంలో ఈ విషయం తెలుసునని చెబుతున్నారు. ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్రెడ్డి వీడియో రిలీజ్ చేశారు. తనకు ఇద్దరు కుమార్తెలు మాత్రమే ఉన్నారని, తనకు కుమారుడు ఎవరూ లేరని, రాజకీయంగా దెబ్బతీయడానికి మాత్రమే ఇలా చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల రెండో భార్యను యువతి బయటకు రావడం, ఇప్పుడు కుమారుడినంటూ మరో యువకుడు చెప్పడంతో మేకపాటి కుటుంబంలో కలవరం నెలకొంది. ఈ పరిణామాలు ఎటు వైపు వెళతాయో చూడాలి.


- ◆'మేకపాటి' కుమారుడినని అంటోన్న యువకుడు
- ◆ఉదయగిరిలో రాజకీయ కలకలం
- ◆నాకు ఇద్దరు కుమార్తెలు - చంద్రశేఖర్రెడ్డి
- ◆డిఎన్ఎ పరీక్షకు సిద్ధం- శివచరణ్రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మేకపాటి చంద్రశేఖర్రెడ్డి వివాదాలకు కేంద్రంగా మారుతున్నారు. జిల్లా రాజకీయాల్లో పెద్ద కుటుంబంగా ఉన్న మేకపాటి కుటుంబం చంద్రశేఖర్రెడ్డి వ్యవహారాలతో అప్పుడప్పుడు వార్తల్లోకి వస్తుంది. ఇటీవల ఆయన భార్యనంటూ శాంతమ్మ బయటకొచ్చింది.. ఈ వివాదం కుటుంబంలో వివాదాలు ఏర్పడి ప్రస్తుతం ఆయన దూరంగా ఉంటున్నారని తెలుస్తోంది. శాంతమ్మ ఉదయగిరి రాజకీయాల్లో కీలకంగా ఉన్నారు. ప్రస్తుతం ఆమెతో కలిసి ఉంటున్నారు. తాజాగా విడుదల చేసిన వీడియోలో శాంతమ్మ తన భార్య అని, తనకు, ఆమెకు కుమార్తె ఉందని ప్రకటించారు. శనివారం ఉదయగిరి మండలం, బ్రాహ్మణపల్లెకు పక్కనే ఉన్న కంప సముద్రం గ్రామానికి చెందిన శివచరణ్ తల్లితో పరిచయం ఉండేదని, 18 సంవత్సరాల నుంచి తమ కుటుంబంతో దూరంగా ఉంటున్నారని, ఆయన ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తనకు ఇద్దరు కుమార్తెలున్నారని, కుమారుడు లేరని చెప్పారు. దీంతో తాను బయటకొచ్చినట్లు మేకపాటి శివచరణ్రెడ్డి చెబుతున్నారు. ఆయన బెంగళూరులో స్టాఫ్వేర్ ఇంజనీర్గా పనిచేస్తున్నారు. శివచరణ్ ఆయన బహిరంగ లేఖ రాశారు. తనకు నాన్న కావాలని, తన తల్లితో చంద్రశేఖర్రెడ్డికి ఉన్న సంబంధం గురించి బంధువులు, గ్రామస్తులు, మేకపాటి కుటుంబ సభ్యులకు తెలుసునని చెబుతున్నారు. తనను చిన్నప్పుడు ఆయనే చెన్నయ్లో హాస్టల్లో చేర్పించి చదివించారని, తన స్కూల్ రికార్డులు అంతా ఆయన పేరుపై ఉన్నాయని అంటున్నారు. ఆయన పరువుకు భంగం కలుగుతుందనే ఇప్పటి వరకు బయటకు రాలేదని, తనకు కుమారుడు లేరని చెప్పడంతోనే బయట ప్రపంచానికి తెలియజేయడానికి వచ్చానని అంటున్నారు. తాను చిన్నతనంలో తల్లి, చంద్రశేఖర్రెడ్డితో కలిసి ఉన్న ఫొటోలను ఆయన విడుదల చేశారు. చిన్నప్పటి నుంచి ఆయన కోసం అన్ని త్యాగం చేశానని, తన పెళ్లి, పిల్లలు, ఏ విషయంలోనూ ఆయన నాతో కలిసిరాలేదని చెప్పారు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలోనూ, జిల్లా రాజకీయంలోనూ పెను సంచలనంగా మారింది. ఇటీవల వరకు రెండో భార్య విషయంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులుండగా, మూడో వ్యక్తి మా నాన్న అంటూ బయటకు రావడంతో ఉదయగిరి ప్రాంతంలో చర్చనీయాంశమైంది. ఆయన తన తండ్రే అనడానికి ఎంతటి దూరమైన వెళతానని, శివచరణ్రెడ్డి అంటున్నారు. ఇది ఒక రాజకీయ కుట్రగా చంద్రశేఖర్రెడ్డి కొట్టిపారేస్తున్నారు. తనకు ఇద్దరు కుమార్తెలు మాత్రమే ఉన్నారని, కుమారుడు లేరని వీడియో విడుదల చేశారు. శాంతమ్మ తనకు రెండో భార్య అని, ఆమెకు ఒక కుమార్తె ఉన్నట్లు ప్రకటించారు. ఈ పరిణామాలతో మేకపాటి కుటుంబంలో ఒక్కసారిగా అలజడి రేగింది. రెండో భార్య విషయంలోనూ మేకపాటి కుటుం బంలో వివాదం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు మూడో భార్య విషయం బయటకు రావడంతో మేకపాటి కుటుంబం ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది.



మేకపాటి చంద్రశేఖర్రెడ్డితో చిన్నప్పటి శివచరణ్రెడ్డి



మేకపాటి చంద్రశేఖర్రెడ్డితో చిన్నప్పటి శివచరణ్రెడ్డి

నాకు కుమారుడు లేడు..!

మేకపాటి చంద్రశేఖర్రెడ్డి, ఎంఎల్ఎ

'నాకు ఇద్దరు భార్యలున్నారు. రెండో భార్య శాంతమ్మ ఆమెకు ఒక కుమార్తె ఉంది. పెద్ద భార్యకు ఒక కుమార్తె ఉంది. ఆమె రచనారెడ్డి, నాకు కుమారుడు ఎవరూ లేరు. దీనిని బహిరంగంగా చెబుతున్నా, శివచరణ్రెడ్డి చెబుతున్నట్లు ఆయన తండ్రిని నేను కాదు. గ్రామానికి వెళ్లి విచారిస్తే ఎవరో తెలుస్తోంది. రాజకీయంగా నన్ను దెబ్బతీయడానికి ఆడుతున్న కుట్ర ఇది. డబ్బు కోసం ఇలా నాటకం ఆడుతున్నారని వీడియోలో తెలిపారు.

డిఎన్ఎ టెస్ట్కు నేను సిద్ధం

మేకపాటి శివచరణ్రెడ్డి

' ఆయన నాన్నే. చదివించారు. హాస్టల్లో చేర్పించి, ఫీజులు చెల్లించారు. 18 సంవత్సరాల నుంచి మా అమ్మతో మాట్లా డడం లేదు. ఆయనకు చెడ్డపేరు వస్తుందనే ఇప్పటి వరకు బయటకు రాలేదు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తనకు కుమారుడు లేరని చెప్పారు. అందుకే బయటకు రావాల్సి వచ్చింది. నేను బయటకు వచ్చింది ఆయన రాజకీయ వారసత్వం, డబ్బు కోసం కాదు. . అది నాకు వద్దు. నన్ను కుమారుడిగా ఒప్పు కుంటే చాలు. డిఎన్ఎ పరీక్షలు నిర్వహిం చాలి. తండ్రి ఎవరో తెలుస్తుంది.



శివచరణ్రెడ్డి



మాట్లాడుతున్న కలెక్టర్ చక్రధర్బాబు

పటిష్టంగా అట్రాసిటీ చట్టం అమలు

కలెక్టర్ చక్రధర్బాబు

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో ఎస్సి, ఎస్టి అట్రాసిటీ చట్టాన్ని పకడ్బంధీగా అమలు చేయడంతో పాటు, ఆయా వర్గాలపై జరుగుతున్న దాడులకు సంబంధించి నమోదైన కేసులను సత్వరమే పరిష్కరించి బాధిత కుటుంబాలకు న్యాయం అందించగలిగే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని లెక్టర్ కె.వి.ఎన్ చక్రధర్ బాబు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎస్పి సిహెచ్ విజయరావు ఎంఎల్సి బల్లి కళ్యాణ చక్రవర్తితో కలిసి జిల్లాలో కలెక్టర్ ఎస్.సి., ఎస్.టి. అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసులను, డివిజన్ల వారీగా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రణాళికా బద్ధంగా వ్యవహరిస్తున్నామన్నారు.ఈ సంధర్భంగా కమిటీ సభ్యులు జిల్లాలో ఎస్సి, ఎస్టి లపై జరిగిన దాడులు గురించి పలు సమస్యలను అధికారుల దష్టికి తీసుకువచ్చి, సత్వరం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, సోషల్ వెల్ఫేర్ డిడి వెంకటయ్య, నెల్లూరు, కావలి, ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు మాలోల, శీనా నాయక్, కరుణకుమారి, కమిటీ సభ్యులు కె. రఘు, శేషం సుదర్శనం, పి. సుబ్బరాయుడు, కె.సి.పెంచలయ్య, డి. ప్రసన్న గణపతి, ఖాజారసూల్, ఏం. సురేంద్ర రెడ్డి, సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

అనర్హుల ఓట్లు తొలగించాలి

సిపిఐ, సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు :

ఎంఎల్సి ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం ఇటీవల రూపొందించిన ఓటర్ల జాబితాలో అనర్హులైన వారిని తొలగించేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని సిపిఎం, సిపిఐ జిల్లా కమిటీలు డిఆర్ఓ నారాయణమ్మకు వినతిపత్రం అందజేశాయి. శనివారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అఖిల పక్ష రాజకీయ పార్టీల సమావేశంలో పిడిఎఫ్ అభ్యర్థుల తరపున ఎన్నికల కమిటీ కన్వీనర్గా ఉన్న ఎం.మోహన్రావు మాట్లాడుతూ డ్రాఫ్ట్ లిస్టులోని అనర్హులైన ఓట్లపై అభ్యంతరాలను రాతపూర్వకంగా అధికారులకు తెలియజేశామన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన తుది జాబితా పరిశీలిస్తే అనర్హులను ఓటర్ల జాబితా నుంచి తొలగించలేదన్నారు. ఉపాధ్యాయ ఎంఎల్సి ఓట్ల నమోదులో అధికార పార్టీ అనేక అక్రమాలకు పాల్పడిందని, రెండవ విడతలో సైతం అనర్హులైన అనేకమందిని ఓటర్లుగా నమోదు చేశారన్నారు. జిల్లా అధికారులు వెరిఫికేషన్ చేపట్టి అనర్హులైన ఓట్ల తొలగింపుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ ఆర్ .నగేష్ ,సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు సిరాజ్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు .



డిఆర్ఓ నారాయణమ్మకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

మూతలు ఏర్పాటు చేయాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక 14వ డివిజన్ పరిధిలోని గౌడ హాస్టల్ సెంటర్లో మ్యాన్హోల్కు మూత ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని డివైఎఫ్ఐ నాయకులుడిమాండ్ చేవారు. శనివారం ఆ ప్రాంతానికి చెందిన సచివాలయం అధికారులకు డివైఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బి.పి.నరసింహ మాట్లాడుతూ నగరపాలక సంస్థ అధికారులు ప్రజలపై బారాలు మోపడంపై ఉన్న శ్రద్ధ ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో కనిపించడం లేదన్నారు. నగరంలోని బాలాజీ నగర్, గౌడ హాస్టల్ సెంటర్లో మ్యాన్ హోల్ గత 15 రోజుల నుంచి డ్యామేజ్ అయిందన్నారు అనంతరం ర్యాలీగా వెళ్లి 14 డివిజన్ సచివాలయం అధికారికి వినతిపత్రం అందజేశారు. 14వ డివిజన్ డివైఎఫ్ఐ కార్యదర్శి శేఖర్ 15వ డివిజన్ కార్యదర్శి జగదీష్ స్థానిక నాయకులు మహేష్ ,బాలాజీ ,వాసు సుభాని, సునీల్ ,జే మహేష్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మాలకొండను సందర్శించిన ఎంఎల్ఎ


ప్రజాశక్తి-వలేటివారిపాలెం :మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలో శనివారం భక్తుల రద్దీ సాధారణంగానే ఉంది. వైసిపి రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్రెడ్డి, ఎంఎల్ఎ మాను గుంట మహీధర్రెడ్డి ఆలయానికి వచ్చారు. ఈ సందర్భంగా వారికి స్వాగతం పలికి ప్రత్యేకపూజలు చేయించారు. వారి వెంట ఆలయ కార్యనిర్వహణాధికారి కెబి శ్రీనివాసరావు ఉన్నారు. మాలకొండ ఆదాయం వివిధ రూపాల్లో రూ. 4,95,308 వచ్చినట్లు అధికారి వివరించారు. ప్రత్యేక దర్శనం, వాహనపూజలు, లడ్డూ ప్రసాదం అమ్మకం, అన్నదానం విరాళం తదితరాల ద్వారా పై ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు



ఆలయంలో కోటంరెడ్డి, ఎంఎల్ఎ

కోడి పందేల కట్టడికి చర్యలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసే కోడి పందాలను అడ్డుకొనేందుకు పోలీసులు అన్ని విధాలుగా చర్యలు తీసుకొంటున్నారు. ఈ మేరకు జూదరులు, నిర్వాహకులు, క్రీడాకారులు, భూమి యజమానులు, కోడి కత్తి తయారీదారులు, అమ్మకం దారులు మొదలైన వారిపై కఠిన చర్యలు తీసు కునేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు. అన్ని మైదానాలు, ప్రదేశాలను గ్లోబల్ పొజిషినింగ్ సిస్టం (జీపీఎస్)తో అనుసంధానం చేస్తున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో మైదానం లేదా సమీపంలోని ప్రదేశాలలో ఏదైనా కార్యకలాపాలు నిర్వహిస్తుంటే సమాచారం తక్షణమే పోలీసులకు చేరుతుంది. అందుకోసం కోడిపందాల మైదానాల సర్వే నంబర్లను సేకరిస్తున్నట్లు తెలిసింది.



జిఒ ప్రతులు దగ్ధం చేస్తున్న నాయకులు

జిఒ నెంబర్ ఒకటిని ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ర్యాలీలు, రోడ్ షోలను నిషేధిస్తూ జిఒ నెంబర్ ఒకటి విడుదల చేయడం దుర్మార్గపు చర్య అని సిపిఎం మండల కార్యదర్శి వెంకయ్య విమర్శించారు. ప్రభుత్వం జారీ చేసిన జిఒ నెంబర్ ఒకటిని ఖండిస్తూ సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా ఆధ్వర్యంలో మం డలం నరుకూరులో శనివారం నిరసన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడారు. ప్రజలు, కార్మికులు ఎదు ర్కొంటున్న సమస్యలపై శాంతియుత నిరసన తెలిపేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 19 హక్కును కాలరాస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటి విడుదల చేయడం దారుణమన్నారు. ప్రజల హక్కులను కాల రాసే ఇటువంటి చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు నాయకులు మారుబోయిన రాజా డిమాండ్ చేశారు. నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశీన పరశురామయ్య, ఉపాధ్యక్షులు కుమారి వెంకట శేషయ్య, సహాయ కార్యదర్శి ఏ. గోపి, ట్రెజరర్ శివ, కమిటీ సభ్యులు గణేష్, మనోహర్, భాస్కర్, భాష, శీను, రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు జయమ్మ, పుల్లమ్మ పాల్గొన్నారు.

దళితుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

ప్రజాశక్తి -ఉలవపాడు : రిజర్వుడు స్థానాల్లో పోటీ చేసి గెలిచిన దళిత ఎంఎల్ఏలు దళితులు, గిరిజనుల హక్కుల అభివద్ధిని కాలరాస్తున్న ప్రభుత్వానికి ఒత్తాసు పలకటం సిగ్గుచేటని విమర్శించారు. రాష్ట్రంలో దళితుల మీద దాడులు, మహిళల మీద అఘాయిత్యాలు రోజు రోజుకి పెరిగిపోతున్న నోరు మెదపకపోవడం, దళితున్ని చంపిన అనంత బాబు ను వైసిపి నాయకులు గజమాల వేసి ఊరేగించడం, దళితుడైన డాక్టర్ సుధాకర్ ను మెంటల్ వాడిగా చిత్రీకరించి నడిరోడ్డుపై కొట్టడం వంటి ఘటనలపై నోరు మెదపకోవడం ఏమిటని టిడిపి అధికార ప్రతినిధి చింతల సింగయ్య ప్రశ్నించారు.

బాస్కెట్ బాల్ పోటీలకు జట్లు ఎంపిక

ప్రజాశక్తి -కందుకూరు :రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ ,హ్యాండ్ బాల్ పోటీలకు జట్లను కందుకూరులో శనివారం ఎంపిక చేశారు. ఎంపికైన జట్లు ఈనెల 8వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరిగే పోటీలలో పాల్గొం టాయి. ఈ జట్లు విశాఖపట్నం జిల్లా అనకాపల్లి, అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో జరిగే పోటీలలో పాల్గొంటాయి. ఈ ఎంపిక కార్యక్రమంలో పిడి టి సుబ్బారావు, రిటైర్డ్ పిడి సయ్యద్ జిలాని పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ బాలికల జట్టు సభ్యులు వీరే

బాస్కెట్బాల్ బాలికల జట్టుకు కందుకూరు టిఆర్ఆర్ కాలేజీకి చెందిన ఎం అశ్విని, పి శాంతి, కే కల్పన, కే అనూష, పీ సుమతి, ఎం సుష్మ గాయత్రి, కే స్రవంతి, జి లక్ష్మీ శ్రావణి ,ఈ కౌసల్య, బి హరిత, కందుకూరు గాయత్రి కాలేజీకి చెందిన బి జాహ్నవి ,కందుకూరు శివ సాయి స్కూల్ కు చెందిన బి హిమజ ఎంపికయ్యారు.



బాస్కెట్ బాల్ బాలుర జట్టు సభ్యులు వీరే..

బాస్కెట్ బాల్ బాలుర జట్టుకు కందుకూరు టి ఆర్ ఆర్ జూనియర్ కాలేజ్ కి చెందిన సిహెచ్ హేమంత్, బి సాయి దీక్షిత్ ,టి విష్ణువర్ధన్ ,ఎం వేణుమాధవ్ ,కే వెంకటేష్ ,పి కరుణ సాగర్ ,కెవి వెంకటేష్ ,నాగార్జున జూనియర్ కాలేజీకి చెందిన ఎం సందీప్ ,వివేక కాలేజీకి చెందిన కె చందు ఎంపికయ్యారు.

హ్యాండ్ బాల్ బాలుర జట్టు సభ్యులు

హ్యాండ్ బాల్ బాయ్స్ జట్టుకు కందుకూరు టి ఆర్ ఆర్ జూనియర్ కాలేజీకి చెందిన జి రవిచంద్ర ,వి నరేంద్ర, కే అశోక్, కే వెంకట సాయి, సిహెచ్ వి నాగేశ్వరరావు ,జె నాగబాబు, జి శ్రీ గణేష్ ,డి వెంకటేష్ ,జి గణేష్, కే శ్రీనివాసులు ,డి యువరాజు, బి శ్రీకాంత్, కే మహేష్ ,ఏకే పీకే జూనియర్ కాలేజ్ నుండి పి దివాకర్ ,ఎం రోహిత్ కుమార్ ,కందుకూరు వివేక కాలేజ్ కి చెందిన సిహెచ్ కౌశిక్ ఎంపికయ్యారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - లింగసముద్రం :అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మండలంలోని మాల కొండ్రాయునిపాలెం గ్రామంలో జరిగిన గడప గడనకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు.గ్రామంలో మురుగు నీరు రోడ్డు మీదే ప్రవహిస్తుందని, సైడు కాలువలు ఏర్పాటు చేయాలని కోరడంతో ఎంఎల్ఎ స్పందించారు. కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని చెప్పారు. అనంతరం పంచాయితీలోని కొత్త మాల కొండ్రాయుని పాలెం,ముక్తేశ్వరం గ్రామాల్లో తిరిగి గ్రామస్తులతో మాట్లాడారు. డిఆర్డిఎ పిడి సాంబశివారెడ్డి,ఎంపిపి పెన్నా కృష్ణయ్య,వైసిపి మండల కన్వీనర్ పి.తిరుపతిరెడ్డి, మండల మీడియా అధికార ప్రతినిధి వరికూటి క్రిష్ణారెడ్డి,తహశీల్దార్ సుధాకర్, ఎంపిడిఓ చంద్రసేన్,ఎఎంసి వైస్ చైర్మన్ మేకనబోయిన శ్రీనివాసులు,గ్రామా సర్పంచ్ వంటేల శ్రీనివాసులు,ఎస్ఐ ఆవుల వెంకటేశ్వర్లు,కాట్రగుంట వెంకటప్ప నాయుడు, సర్పంచ్లు పి.మహేష్ ,డి.సీతారామయ్య,పి.రాఘవులు,డి.మల్లికార్జున, ఎంపిటిసి వి.క్రిష్ణారెడ్డి,దగ్గు వెంకటేశ్వర్లు,చిలకా చంటి పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంఎల్ఎ మహీధర్రెడ్డి

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - లింగసముద్రం :అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఆదేశించడం జరిగిందని, ఆమేరకు మండలంలో పింఛన్లు మంజూరయ్యాయని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో నూతన పింఛన్ల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగసముద్రం మండలంలో 228 నూతన పింఛన్లు మంజూరయ్యాయని, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ప్రభుత్వం సంక్షేమా పథకాలను అందిస్తుందన్నారు. అనంతరం సచివాలయాల వారిగా పింఛన్లు పంపిణీ చేశారు.



పింఛన్లు అందజేస్తున్న ఎంఎల్ఎ

ఖాళీ కవర్లు ఇవ్వడంతో ఎంఎల్ఎ ఆగ్రహం

పింఛన్ నగదు లేకుండా ఖాళీ కవర్లు లబ్ధిదారులకు ఇవ్వడంతో ఎంఎల్ఎ మహీధర్రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. లింగసముద్రం సచివాలయం పరిధిలో మంజూరైన పింఛన్లు అందజేశారు.కవరుల్లో నగదు లేకపోవడంతో పింఛన్ తీసుకున్న మహిళ ఎంఎల్ఎకు చెప్పడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఖాళీ కవర్లు ఇవ్వడానికి వచ్చామా.. అని సచివాలయ సిబ్బందిని మందలించారు. పింఛన్ డబ్బుల వాలంటీర్ల దగ్గర ఉన్నాయని మళ్లీ ఇస్తామని చెప్పగా ఖాళీ కవర్లు ఇవ్వడం ముందు ఆపేసి వెంటనే కవర్లలో నగదు పెట్టి ఇవ్వాలని ఆదేశించారు. ఎంపిపి పెన్నా కృష్ణయ్య,ఎఎంసి వైస్ చైర్మన్ మేకనబోయిన శ్రీనివాసులు, తహశీల్దార్ సుధాకర్,ఎంపిడిఒ చంద్రసేన్,మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, మండల వైసిపి అధికార ప్రతినిధి వరికూటి క్రిష్ణారెడ్డి, సర్పంచ్లు,ఎంపిటిసిలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - లింగసముద్రం : కొత్తమాలకొండ్రాయునిపాలెంలో ఉన్న సమస్యల పరిష్కరానికి చర్యలు చేపడతామని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్రెడ్డి తెలిపారు. శనివారం ఆయన డిఆర్డిఎ పీడీ సాంబశివారెడ్డితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా వైసిపి నాయకలు గుంటుపల్లి బాబురావు,చావా వెంకట సుబ్బయ్య, చావా నరసయ్య గ్రామం లోని దేవాలయం వద్ద మహీధర్రెడ్డికి బుకే ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో ఉన్న సమస్యలను మహీధర్రెడ్డి దృష్టికి తెచ్చారు.గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాట్లు చేయాలని,గ్రామంలో ఉన్న ఎస్టిలకు ఇళ్లపట్టాలు ఇవ్వాలని కోరారు. అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.



మహీధర్రెడ్డికి స్వాగతం పలుకుతున్న బాబురావు, వెంకట సుబ్బయ్య

ఓటర్ జాబితాను సరిదిద్దాలి : టిడిపి

ప్రజాశక్తి -కందుకూరు : జిల్లా కలక్టరేట్లో డి అర్ఒ ఆధ్వర్యంలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఓటర్ల జాబితా పై జరిగిన రాజకీయ పార్టీల సమావేశంలో టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, ఆపార్టీ బలపరిచిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఓటర్ల జాబితా తయారీలో అనేక అక్రమాలు జరిగాయని వాటి పై విచారణ జరిపి బోగస్ ఓట్లను తొలగించాలని, పట్టభద్రుల ఓటర్ల జాబితా తయారీలో అనేక తప్పులు ఉన్నాయన్నారు. సరిదిద్దాలని సమావేశంలో కోరడం తో పాటు దీనిపై డి అర్ ఓకి వినతి పత్రం వినతిపత్రం అందజేశారు. జిల్లా అధికారులు,,తెలుగుదేశం పార్టీ తరుపున చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, ఎస్ కే రసూల్, దర్శి హరికష్ణ పాల్గొన్నారు.

యాటగిరి విజయకు నివాళి

ప్రజాశక్తి -ఉలవపాడు :కందుకూరు నియోజకవర్గంలోని జాతీయ నాయకులు నారా చంద్రబాబునాయుడు కందుకూరు పర్యటనలో సందర్భంలో ఇదేమి కర్మ రోడ్డు షోలో పాల్గొన్న చంద్రబాబు నాయుడు సభలో తొక్కిసలాటలో మృతి చెందిన గిరిజన మహిళ యాట గిరి విజయ`ప గిరిజన నాయకులు ఘనంగా నివాళులు అర్పించినారు. టిడిపి రాష్ట్రపార్టీ కార్యదర్శి మొగిలి కల్లయ్య, టిడిపి రాష్ట్ర పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కత్తి పద్మ, రాష్ట్ర ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి ఆవల మడుగు కళావతి,ఎస్టి సెల్ రాష్ట్ర కార్యదర్శి రావూరి శ్రీనివాసరావు, టిడిపి ఉలవపాడు మండల అధ్యక్షులు రాచగల శివ ,టిడిపి గ్రామ నాయకుడు పసుపులేటి రాము, టిడిపి ఎస్టీ సెల్ నాయకుడు చలంచర్ల ప్రసాద్, గిరిజన జాగతి వేదిక ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు కత్తి బాలకోటయ్య ,గిరిజన నాయకుడు తదితరులు పాల్గొని సంతాపం తెలిపారు.

పోలీసుల అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి-నెల్లూరు :నగర, రూరల్ నియోజకవర్గాల పరిధిలో రాజకీయ పార్టీలు సభలు..సమావేశాలు నిర్వహించుకోవాలంటే పోలీసు శాఖ నుంచి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని నగర, రూరల్ డిఎస్పిలు డి.శ్రీనివాసులరెడ్డి, వీరాంజనేయరెడ్డి స్పష్టం చేశారు. శనివారం నగర, రూరల్ డిఎస్పిలు వేర్వేరుగా వారి వారి కార్యాలయాల్లో విలేకర్ల సమావేశం నిర్వహించారు కందుకూరు, గుంటూరులో జరిగిన సంఘటనల నేపథ్యంలో ప్రభుత్వం ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు :మండలంలోని అడవిరాజుపాలెం గ్రామానికి చెందిన టిడిప్పి కార్యకర్త గోచిపాతల రమేష్, కోటేశ్వరమ్మ దంపతుల కుమారుడు చందు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మతిస్థిమితం కోల్పోయాడు. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు శనివారం చందును పరామ ర్శించారు. తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. చందు కోలుకు నేంతవరకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వైద్య ఖర్చులకోసం రూ. 20వేలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గుండ్లపల్లి వెంకటేశ్వర్లు, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మద్దసాని కష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తాటిపర్తి రామకష్ణ, మాజీ జడ్పిటిసి అక్కిలగుంట ప్రకాశం, అక్కిలగుంట వరయ్య, మాజీ ఎంపీటీసీ మద్దసాని రమణయ్య, నాయకులు ఆశీర్వాదం, ఏసురత్నం, చంద్రయ్య, బొజ్జా వేణు, గుండ్లపల్లి బ్రహ్మయ్య, మద్దసాని శ్రీను పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

రెండో ఏడాదిలో ప్రవేశాలకు శిక్షణ

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు ఐటిఐ రెండు సంవత్సరాల కోర్సులు ఉత్తీర్ణులైన విద్యార్థులు నేరుగా పాలిటెక్నిక్ రెండో సంవత్సరంలో చేరేందుకు ప్రభుత్వ ఐ.టి.ఐలో బ్రిడ్జి కోర్సు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జె.హెచ్.హర్ష వర్ధన్ తెలిపారు. జనవరి 9 నుంచి ఫిబ్రవరి8 వరకు కోర్సులు తరగతులు జరు గుతా యిన్నారు. పాలిటెక్నిక్ రెండో సంవత్సరంలో ప్రవేశం పొందగోరు విద్యార్థులు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో జనవరి 8వ తేదీలోగా కందుకూరు ప్రభుత్వ ఐ.టి.ఐలో సంప్రదించాలని ఆయన కోరారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి -కందుకూరు : పట్టణానికి చెందిన ఎనిమిరెడ్డి బ్రహ్మారెడ్డికి రూ 1.30 లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వైసిపి సీనియర్ నాయకులు సూరం వేణుగోపాల్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. బ్రహ్మారెడ్డి వైద్య చేయించుకోవటంతో దానికి సంబంధించిన బిల్లులను ఎంఎల్ఎ మహీధర్ రెడ్డికి అందజేశారు. సిఎంరిలీఫ్ ఫండ్ ఇప్పించారు.

తీరంలో కోడి పందేల జోరు

ప్రజాశక్తి-గుడ్లూరు

మండలంలోని సముద్ర తీర ప్రాంత గ్రామాలైన కర్లపాలెం దగ్గర కోడి పందాలు జూదం జోరుగా సాగుతోంది. వివిధ ప్రాంతాల నుంచి పందెం పుంజులను ఇక్కడకు తీసుకొచ్చి గత నెల రోజులుగా కోడిపందాలు జోరుగా సాగుతున్నట్లు తీర ప్రాంత గ్రామస్తులు కొందరు తెలిపారు. కోడిపందాలలో లక్షలాది రూపాయలు పందెం కాశీ పోగొట్టుకున్నట్లు తెలిసింది. కావలి దాని పరిసర ప్రాంతాల నుంచి ఎక్కువగా కోడిపందెం జుదరలు ఇక్కడకు హాజరయ్యి కోడిపందాలు వేస్తున్నట్లు ఆ గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు కోడిపందెం జోదం జరగకుండా ఆపాలని స్థానిక మహిళలు కోరుతున్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి - సీతారామపురం : ప్రభుత్వం అందిస్తున్న అన్ని సర్వీసులను సచివాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఇన్‌ఛార్జి ఇఒపిఆర్‌డి షేక్.ఖాదర్ పాషా తెలిపారు. శనివారం మండలంలోని చిట్టెలపల్లి సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ సర్వేను త్వరితంగా పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు ఇంటి పన్నులను నూరుశాతం వసూలు చేసి పంచాయతీ ఆదాయానికి దోహదపడాలన్నారు. ప్రభుత్వ సర్వీసులను పెంచాలని, ప్రతి రికార్డును సరిగా నిర్వహించుకోవాలన్నారు.

కేన్సర్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని నార్త్ రాజుపాలెం శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో కేన్సర్ నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సు, ఉచిత వైద్య పరీక్షలు ఎన్ఎస్ఎస్ వర్క్‌షాప్‌లో కళాశాల ప్రిన్సిపల్ పి కుమార్ బాబు తెలిపారు. దీనికి మెడికవర్ హాస్పిటల్ నుండి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ పిజిఎస్ డాక్టర్ ప్రియ విద్యార్థులకు కేన్సర్ కారక ఆహారాలు ఫలితంగా వచ్చే సమస్యల పై విపులంగా వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ డాక్టర్ పెనుబల్లి బాబు నాయుడు, డైరెక్టర్ పెనుబల్లి కృష్ణ ప్రైత్య, ఇతర డైరెక్టర్లు సంస్థ తరఫున వైద్య బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ టి.సుబ్రహ్మణ్యం, ఆస్పత్రి సిబ్బంది ఎస్ సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

9న ప్రత్యేక విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సహకారంతో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఆత్మకూరు వారి ఆధ్వర్యంలో ప్రత్యేక విద్యుత్ అదాలత్ సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆత్మకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.జనార్ధన్ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఆత్మకూరు విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయంలో ఉదయం 11-30 గంటల నుండి మధ్యాహ్నం 1-30 గంటల వరకు ఉంటుందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షుడు ఇన్‌చార్జ్, ఆర్థిక సభ్యులు కె రామమోహన్, సాంకేతిక సభ్యులు ఎస్.ఎల్. అంజని కుమార్, స్వతంత్ర సభ్యులు జి.ఈశ్వరమ్మలు, పాల్గొంటారన్నారు. వీరితో ఆత్మకూరు డివిజన్ పరిధిలో ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తామని, ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థకు చెందిన అధికారులు సిబ్బంది ఈ అదాలత్ హాజరవుతారని తెలిపారు. కాబట్టి విద్యుత్ వినియోగదారులకు పరిష్కారం కాని సమస్యలు రాతపూర్వక ఫిర్యాదు ద్వారా తెలియపరచి వారి సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా కోరుతున్నామన్నారు.

ముగిసిన వీఎస్‌యు అథ్లెటిక్ శిక్షణ

ప్రజాశక్తి-కావలి : విక్రమ సింహపురి యూనివర్సిటీ అథ్లెటిక్ క్రీడాకారుల శిక్షణ శిబిరం ముగిసింది. జెబి డిగ్రీ కళాశాలలో డి.ఆర్.శ్రీధర ప్రాంగణంలో వారం రోజుల నుంచి జరుగుతున్న అథ్లెటిక్ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి శిబిరం ఇన్‌చార్జ్ ఫిజికల్ డైరెక్టర్, పి.ప్రసాద్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జవహర్ భారతి డిగ్రీ కళాశాల రెక్టార్ డాక్టర్ వి.విజయ్‌కుమార్ రెడ్డి పాల్గొని క్రీడాకారులను యూనివర్సిటీ తరఫున ట్రాక్ సూట్‌లు, జెర్సీ షార్ట్ లను అందజేసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంతర విశ్వవిద్యాలయ అథ్లెటిక్స్ పోటీలలో ప్రతిభ చాటి వీఎస్‌యు మంచిపేరు తేవాలని తెలియజేశారు. క్రీడాకారులను వీఎస్ యూనివర్సిటీ వీసీ సుందరవల్లి చక్కటి ప్రోత్సాహాన్ని అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ కోచ్ మణికంఠ, ప్రవీణ్, మేనేజర్ కృష్ణమూర్తి పర్యవేక్షణలో శిక్షణ పొందిన వి.ఎస్.యు. అథ్లెటిక్ క్రీడాకారులు అందరూ తమిళనాడు రాష్ట్రంలోని తమిళనాడు ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీలో 9వ తేదీ నుండి జరగబోయే అంతర్ విశ్వవిద్యాలయాల అథ్లెటిక్ పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు.

బాలయ్యకు ఇందుకూరుపేట అభిమాని షీల్డ్

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : నందమూరి తారక రామారావు శత జయంతిని పురస్కరించుకొని వీరసింహారెడ్డి ప్రీ రిలీజ్ వేడుకల్లో ఇందుకూరుపేట మండల నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు పున్నూరు గ్రామానికి చెందిన ముంగర కృష్ణ ప్రసాద్ ఒంగోలులోని బివిఎంఆర్ కన్వెన్షన్ గ్రౌండ్ నందమూరి బాలకృష్ణను కలిశారు. అనంతరం ఆయనకు నందమూరి తారక రామారావు ఫోటో షీల్డ్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా బాలకృష్ణతో కాసేపు ముచ్చటించి, ఇరువురు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : మండల న్యాయ సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆత్మకూరులోని ఎస్‌వి డిగ్రీ కళాశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి బి.రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ర్యాగింగ్ గురించి వివరించారు. అలాగే చట్టాలపై అవగాహన ఉండాలని సూచించారు. ఎం.వెంకటేశ్వర్లు, లాయర్లు ఎల్ వి రమణయ్య, నందా ఓబులేసు, ఎస్ఐ శివశంకర్‌రావు, కళాశాల ప్రిన్సిపల్ పెంచలయ్య పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలపై గ్రామసభ

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని భూసమస్యలను పరిష్కరించేందుకు డిప్యూటీ తహశీల్దార్ ఆనందరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సురేంద్ర టీములుగా వెళ్లి గ్రామసభలు నిర్వహించినట్లు తహశీల్దార్ హేమంత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం భీమవరం, డిసిపల్లి, నాగినాయునిపాడు, బూదవాడ సచివాలయాలలో సభలు నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వాటిని పరిశీలించి సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.


జింకను కాపాడిన ఫారెస్ట్ అధికారులు

ప్రజాశక్తి-బిట్రగుంట : విశ్వనాథరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామం కొండబిట్రగుంట శెట్టి దారిలో బురద గుంటలో పడి ఉన్న జింకను ఫారెస్ట్ రేంజ్ బీట్ అధికారి సుమన్, రాధాకృష్ణ సెక్షన్ ఆఫీసర్ కాపాడారు. అనంతరం ముంగమూరు పశు వైద్యశాలకు తరలించి దానికి ప్రథమ చికిత్స అందజేశారు.

నార్త్ ఆములూరులో గ్రామసభ

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని నార్త్ ఆములూరు పంచాయతీ కార్యాలయంలో శనివారం అధికారులు గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ షేక్ కరిముల్లా షా ఖాదర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలపై ప్రజల్లో విశ్వ సనీయత పెరుగుతుందని తెలియజేశారు. ప్రభుత్వ పథకాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఇఒపిఆర్‌డి పెంచల వీరేంద్ర, పంచాయతీ కార్యదర్శి అనిత, ఇంజినీరింగ్ అసిస్టెంట్ కిరణ్, సచివాలయ సర్వేయర్ శ్రీనివాసులు తదితరులున్నారు.

రైతులకు అవగాహన



ప్రజాశక్తి-బిట్రగుంట : ముంగమూరు పంచాయతీలో రొయ్యల సాగు చేస్తున్న రైతులకు శనివారం మత్స్యశాఖ అధికారి శ్రీనివాసులు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ సర్పంచ్, అంకమ్మ పాల్గొని ఆక్వారైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు సూచించారు. నాయకులు గోవిందస్వామి, పంచాయతీ కార్యదర్శి కొండయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళికలను పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : 8, 9 తేదీల్లో జరుగనున్న గ్రామసభలలో పాఠశాల అభివృద్ధికి అవసరమైన వాటిని గుర్తించి పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను పూర్తి చేయాలని ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో జరుగుతున్న పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, ఆవాస ప్రాంత ప్రణాళిక శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ షేక్ గౌస్ బాషా, ప్రాథమిక ఉన్నత పాఠశాల బిసి ఉర్దూ కాంప్లెక్స్ ఛైర్మన్ షేక్ అహ్మద్, కార్యదర్శి షేక్.నసురుల్లా, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం నిర్వహించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎఎన్ఎంలు సెషన్ ప్లాన్ ప్రకారం టీకాల కార్యక్రమాన్ని నిర్వహించాలని మండల ఆరోగ్య విద్యాధికారి కలసపాటి. వెంకటసుబ్బయ్య సూచించారు. శనివారం పట్టణంలోని బిట్-1, 2 సచివాలయాల పరిధిలోని బిసి కాలనీ, సినిమా హాల్ సెంటర్‌లో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఎంఎల్‌హెచ్‌పిలు రామారావు, అరుణ్ బాబు, ఎఎన్ఎంలు నూర్జహాన్, స్వాతి, ఆరోగ్య కార్యకర్తలు రబ్బానీ, శ్రీనివాసులు, ఆశా కార్యకర్తలు అంకమ్మ, శ్రీదేవి, అంగన్‌వాడీలు సుజాత, హఫీ ఉన్నీసాబేగం, చాన్‌బీ, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : చెర్లోయడవల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ కేతా విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ ప్రమీల మాదమాల ఎంబి బిఎస్, ఎమ్‌డి (యుఎస్ఏ)తో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ప్రమీల 125 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమానికి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అల్లంపాటి వెంకట రాజేష్, ఎ.ఎస్.ఎం.షంషాద్, మదారి, గ్రామస్తులు సహకారాలు అందించారు.

నిజాం దొరలా 'రామిరెడ్డి' వ్యవహారశైలి

- అఖిలపక్ష నేతల విమర్శ



మాట్లాడుతున్న అఖిలపక్ష నేతలు

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గంలో ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి నిజాం పాలనను కొనసాగిస్తూ నిజాం దొరలా వ్యవహరిస్తున్నారని అఖిలపక్ష నేతలు చింతాల వెంకట్రావు (కాంగ్రెస్), పసుపులేటి పెంచలయ్య (సిపిఎం), కరవది భాస్కర్ (సిపిఐఎంఎల్), కొప్పర్తి నాగరాజు (సిపిఐ), రుషికేష్ (జనసేన), వై.లక్ష్మారెడ్డి (సిపిఐ ఎంఎల్) ఆరోపించారు. శనివారం పట్టణం లోని జర్నలిస్ట్ క్లబ్ నందు వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో దళితులపై దాడుల పరంపర కొనసాగుతుందన్నారు. ముసునూరుకు చెందిన దుగ్గిరాల కరుణాకర్, కడనూతలకు చెందిన హర్షపై ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి వేధింపులకు గురిచేస్తే వారు ఎంఎల్ఎ కాళ్లు పట్టుకున్నా కనికరించకపోతే, కరుణాకర్ చనిపోతే, హర్ష చావు బతుకల మధ్య కొట్టుమిట్టాడుతున్నారన్నారు. అవి మరవక ముందే ఉలవపాళ్లకు చెందిన తేజపై అగ్రవర్ణాలకు చెందిన మహేష్ నాయుడు కులదురహంకారంతో కాళ్లతో, కర్రలతో, రాడ్డులతో దాడి చేసినట్లు వీడియోలు ఉన్నా, స్టేషన్ బెయిల్ ఇచ్చి, పంపించేటట్లు ఎంఎల్ఎ సహకరించారన్నారు. అలానే గతంలో ప్రజాసంఘాలలో పనిచేసి ఇప్పుడు దళిత నాయుకులుగా అవతారం ఎత్తి అధికార పార్టీకి చెందన దళిత నేతలు అసలు ఇంతవరకు బాధితుడు తేజాను పరామర్శించకుండా ప్రత్యక్షంగా వీడియోలు చూసి కూడా అగ్రవర్ణాలకు సపోర్టు చేస్తున్న ఈ దళిత నాయకులను చూస్తుంటే సిగ్గుపడాల్సి వస్తుందన్నారు. రాష్ట్రంలో దళిత ఐపిఎస్ అధికారులు, డిఎస్‌పిలు ఉన్న చోటే దళితులపై దాడులు జరుగుతున్నా వారిలో స్పందన లేకపోగా స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపిస్తున్నారని తెలిపారు. చిన్నచిన్న పెట్టీ కేసులున్నా, రౌడీషీట్‌లు ఓపన్ చేసే, పోలీసులు దళితులపై దాడులు చేసే వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదో? తెలపాలన్నా రు. అలానే దళితులపై న్యాయం చేయని పోలీసులు, బాధితులపై న్యాయస్థానంలో పార్టీలకతీతంగా సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సీనియర్ న్యాయవాది చింతాల వెంకట్రావు (కాంగ్రెస్) ప్రకటించారు. అలానే పైడి హర్షను వేదించిన వారిపైన కేసులు నమోదు చేయాలని తేజపై వేధించిన వారిపై 307 బుక్ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు కృష్ణమెహన్, వెంకట సబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు చేసే వారిని శిక్షించాలి

- డిఎంఒకు కెవిపిఎస్, వ్య.కా.సం. వినతి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కావలి

కావలి డివిజన్ పరిధిలో ఇటీవల పలు ప్రాంతాలలో దళితులపై దాడులు చేస్తున్న రాజకీయ పార్టీలకు చెందిన అగ్రవర్ణ, పెత్తందార్లను కఠినంగా శిక్షించాలని, తద్వారా దళితులు కూడా ఇతర అన్ని కులాలతో సమానమని, వారికీ ధైర్యం కలిగించాలని వ్యవసాయ కార్మిక సంఘం, కుల వివక్ష పోరాట సంఘాల నాయకులు కావలి ఆర్‌డిఒను కోరారు. ఈ మేరకు శనివారం ఆర్.డి.ఒ. కార్యాలయ డి.ఎ.ఒ. ఆర్.సూర్యనారాయణ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్య.కా.సం. జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ కావలి డివిజన్‌లోని కొండాపురం మండలం రామాంజ పురంలో దళిత బాలికపై అత్యాచారం, కావలి మండలం ముసునూరులో దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్య, బోగోలు మండలం, కడనూతలకు చెందిన పైడి హర్ష ఆత్మహత్యాయత్నం, దగదర్తి మండలం ఉలవపాళ్ల గ్రామ దళితుడు గోచిపాతల తేజపై ఎంపిటిసి మహేష్ నాయుడు దాడి చేసి దారుణంగా కొట్టడం వంటి ఘటనలు జరగడం దారుణమన్నారు. ఈ ఘటనలను ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్‌లు ఖండిస్తున్నాయన్నారు. ఆయా ఘటనలలో అకృత్యాలకు పాల్పడిన నిందితులపై అట్రాసిటీ కేసులు, నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని అయన డిమాండ్ చేశారు. బాధితులకు పునరావాసం కల్పించేందుకు, దళితులకు భద్రత కల్పించేందుకు సంబంధిత రెవెన్యూ, పోలీసు శాఖలు కృషి చేసేలా ఆర్.డి.ఒ. చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కావలి మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సీతారామయ్య, కెవిపిఎస్ నాయకులు కె.జాన్, రాకేష్, యాకసిరి లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదాలు..!

- భయాందోళనలో ద్విచక్ర వాహనదారులు
- నిద్రావస్థలో అధికారులు, పాలకులు


ప్రహరీలేని కలుజు ప్రాంతం

ప్రజాశక్తి-కోవూరు

పట్టణంలోని చిన్న పడుగుపాడు పీతూరు కాలువ ప్రహరీ గోడ, సాలు చింతల తూము ప్రహరీ గోడలు ఇటీవల కురిసిన వర్షానికి పడిపోయాయి. దీంతో వాహన చోదకులు ఆదమరిస్తే బురదగుంటలో పడి పోవాల్సిందే. ఇటీవల ఈ ప్రాంతాల్లో ద్విచక్రవాహనదారులు పడిన సందర్భాలున్నాయి. దానికి తోడు అక్కడే పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. అధికారులు, పాలకులు పట్టించుకునే పాపాన పోలేదు. ఇటీవల ఎంఎల్ఎ గడప గడప కార్యక్రమం, మాజీ సిఎం చంద్రబాబు నాయుడు రోడ్‌షో కార్యక్రమాలు జరిగాయి. ఆ ప్రాంతంలో ప్రహరీ లేకపోవడం నాయకులకు, అధికారులకు కనిపించలేదా అని వాహనచోదకులు అంటున్నారు. రోజూ ఆ ప్రాంతం నుంచే ప్రభుత్వాధికారులు, పాలకులు వెళుతుంటారు. తూముకు ప్రహరీ పడిపోవడంతో నిర్మాణ చర్యలు చేపట్టాల్సిన బాధ్యత వీరికి లేదా అని స్థానికులు అంటున్నారు. అదే విధంగా సాలుచింతలు పెట్రోల్ బంకు వద్ద ఉన్న తూము వద్ద కూడా ప్రహరీ పడిపోయింది. దాన్ని పట్టించుకున్న దాఖలాల్లేవు. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు పడి గాయాలైన సందర్భాలున్నాయి. అధికారులు, నాయకులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అదే విధంగా పోతిరెడ్డిపాళెం ముంబయ్ జాతీయ రహదారిపై ఎన్నో ఏళ్ల నుంచి పెద్ద గుంటలు పడిపోతే చూస్తున్నారే తప్ప పట్టించుకోలేదు. ఎన్నో యాక్సిడెంట్లు అయ్యాయి. రోడ్డు పక్కనే ఉన్న ఇంట్లోకి వాహనాలు వెళ్లిన సందర్భాలున్నాయి. దాంతో పెద్ద ప్రమాదాలు తప్పాయి. ఏదేమైనా సంబంధిత అధికారులు, పాలకులు తూముల వద్ద పడిన ప్రహరీ గోడలు నిర్మించాలని, జాతీయ రహదారిపై పడిన గుంతలు పూడ్చాలని వాహనచోదకులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

తూములకు ప్రహరీ గోడలు నిర్మించాలి
రిటైర్డ్ ఎంప్లాయి సుబ్రమణ్యం

కోవూరు పట్టణంలోని చిన్నపడుగుపాడు ప్రాంతంలో పీతూరు కాలువ, సాలుచింతల పెట్రోల్ బంకువద్ద ఉన్న తూము ప్రహరీ గోడలను నిర్మించాలని కోరారు. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు పడిన సందర్భాలున్నాయి. అధికారులు, పాలకులు ప్రహరీ గోడలకు నిర్మాణ పనులు చేపట్టాలి.

ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళుతున్నా..
ద్విచక్ర వాహనదారుడు డి.శ్రీనివాసులు

రోజు నేను పోతిరెడ్డిపాళెం వద్ద ఉన్న పెన్నా నదికి స్విమ్మింగ్‌కి వెళుతుంటాను. ముంబై జాతీయ రహదారిపై రెండేళ్ల నుంచి పెద్ద గుంటలు పడ్డాయి. వాటిని ఇంత వరకు పూడ్చలేదు. ఎన్నో ప్రమాదాలు జరిగాయి. అధికారులు, పాలకులు పత్రికల్లో, టివిల్లో చూస్తున్నారే తప్ప పట్టించుకున్న పాపాన పోలేదు. ఇకనైనా సంబంధిత అధికారులు, పాలకులు జాతీయ రహదారికి పడ్డ గుంటలను పూడ్చాలని కోరారు.

ఉద్యోగుల జీతాలు సకాలంలో చెల్లించాలి


మాట్లాడుతున్న పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-సీతారామపురం

రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షన్లు తీసుకునే వారికి సకాలంలో జీతాలు చెల్లించా లని నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాల పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలను సందర్శించి తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం యుటిఎఫ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. నెల ప్రారంభమై వారం ముగుస్తున్నా.. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షన్‌దారులకు జీతాలు చెల్లించక పోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక అసమర్థత విధానాల వల్ల ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు ఒకటవ తేదీన జీతాలు పొందలేకపోతున్నారని, ప్రభుత్వ ఉద్యోగుల పిఎఫ్, ఎపిజిఎల్ఐ, సిపిఎస్ నగదు ప్రభుత్వ అవసరాలకు వాడుకుని, సుమారు రూ.2000 కోట్ల పిఎఫ్ బిల్లులు పెండింగ్‌లో ఉంచిందన్నారు. ఉద్యోగులు కట్టే సిపిఎస్ నగదు డబ్ల్యు ఎస్‌డిఎల్ సంస్థకు కట్టకుండా ప్రభుత్వ అవసరాలకు వాడుకోవడాన్ని ఆయన ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ అధికారుల అనాలోచిత నిర్ణయాల వలన ప్రస్తుతం ప్రమోషన్లు బదిలీలు కోర్టు కేసుల్లో ఉన్నాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 50 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయకుండా నిరుద్యోగులతో ప్రభుత్వం ఆటలాడుతుందన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్‌ను రద్దు చేస్తానని హామీనిచ్చి ప్రస్తుతం అమలుకు వీలు కాదంటూ మాట తప్పడం దారుణమన్నారు. కెజిబిలలో పనిచేస్తున్న పార్ట్ టైం, ఇన్‌స్ట్రక్టర్లకు కనీస పని వేళలు కల్పించాలని, మహిళా వార్డెన్లను నియమించాలని పోరాడుతానన్నారు. ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత వేసి గెలిపిస్తే శాసనమండలిలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, నిరుద్యోగుల సమస్యలపై పోరాడుతానని తెలియజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గొడ్లవేటి.వెంకటేశ్వర్లు, సిహెచ్.ప్రతాప్, జిల్లా కార్యదర్శి ఎడమ తిరుపతయ్య, భోగ్యం శ్రీనివాసులు, సిహెచ్.రవీంద్ర రెడ్డి, జయరామిరెడ్డి, రంతుజాని, తదితరులున్నారు.

ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి-అల్లూరు

పోలేరమ్మ ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కావలి రూరల్ సిఐ రాజేష్ వెల్లడించారు. శనివారం మండల కేంద్రం స్థానిక పోలేరమ్మ ఆలయం వద్ద ఆయన మాట్లాడుతూ ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పోలేరమ్మకు జనవరిలో ఉత్సవాలు చేయడం ఆనవాయితీగా వస్తున్న ఆచారమన్నారు. కాగా నూతన జిఒ నెంబర్ 1 ప్రకారం నిర్వాహకులకు నోటీసులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. 10న అమ్మవారి ఉత్సవం నిర్వహిస్తున్న క్రమంలో పురవీధులలో ఊరేగింపు కార్యక్రమంలో పలు జాగ్రత్తలు పాటించాలని కోరారు. బందోబస్తుకు సంబంధించి రూట్‌మ్యాప్ రెడీ చేసుకుంటున్నామని ఇందుకు సంబంధించి కావలి డిఎస్‌పి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తారని తెలియజేశారు. తొక్కిసలాట లేకుండా భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని అలాగే పరస్పరంగా ఒకరికొకరు సహకరించుకోవాలన్నారు. గ్యాంబ్లింగ్, మద్యం సేవించి ఈవ్‌టీజింగ్ పాల్పడి పబ్లిక్‌లో అల్లర్లు సృష్టిస్తే వెంటనే అదుపులోకి తీసుకొని చర్యలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి తదితరులున్నారు.



సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలోని సింగపేట సచివాలయం వద్ద శనివారం వైసిపి నాయకులు దండా మారుతీరెడ్డి ఆధ్వర్యంలో సిఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ వృద్ధాప్య పెన్షన్లను రూ.2,750లకు పెంచడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రతిఒక్క అవ్వాతాత కళ్లల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామారావు, వైసిపి నాయకులు శ్రీధర్ రెడ్డి, మాధవ్ తదితరులున్నారు.

క్రీడలతో శారీరక దృఢత్వం



ప్రజాశక్తి-ఉదయగిరి

క్రీడలు శారీరక దృఢత్వం మానసిక వికాసానికి ఎంత గానో దోహద పడతాయని సిఐ వి.గిరిబాబు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కృష్ణంపల్లి గ్రామంలో యువత ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మనిషిని ఎంతగానో ప్రభావితం చేస్తాయని మంచి ఆరోగ్యంతో పాటు స్నేహ సంబంధాలు కూడా క్రీడలతో మెరుగుపడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి టోర్నమెంట్‌లు జరుపటం ఎంతో అవసరమని తెలిపారు. యువతలో స్ఫూర్తి నింపేందుకు వారితో కలిసి ఆయన ఆడారు.

నేడు 'కాకర్ల' చారిటబుల్ ట్రస్టు ప్రారంభం



ప్రజాశక్తి-వింజమూరు : పట్టణంలోని బొమ్మరా చెరువు వద్ద ఆదివారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్‌ను అత్యంత అట్టహాసంగా ప్రారంభోత్సవం చేస్తున్నట్లు కాకర్ల సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద బడుగు బలహీన వర్గాలకు వైద్యం, విద్య, వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇచ్చేట్లుగా ఈ ట్రస్టును ఏర్పాటు చేస్తున్నామని దీని ద్వారా ఉదయగిరి నియోజక వర్గంలోని పేదలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. మండలంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సినీ ప్రముఖులతో పాట కచేరి ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రారంభోత్సవ కార్యక్రమం జయప్రదం చేయాలన్నారు.

టిడిపితోనే ఉద్యోగ అవకాశాలు

ప్రజాశక్తి-కలిగిరి



ల్యాప్‌ట్యాప్ ఆవిష్కరిస్తున్న బొల్లినేని

టిడిపి అధికారంలోకి వస్తేనే ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఎన్నారై ధనియాల వెంకటేశ్వరరావు తమ తల్లిదండ్రులు నాగయ్య, వెంకటమ్మ చారిటబుల్ ట్రస్ట్ తరఫున పేద విద్యార్థులకు పంపిణీ చేయబోతున్న ల్యాబ్‌ట్యాప్‌ను బొల్లినేని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో మొదటి విడతగా 100మంది బిటెక్ పూర్తయిన నిరుపేద విద్యార్థులకు ఎన్నారై పంపిణీ చేయాలనుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. మలి విడతలో మరో 100 ట్యాబ్‌లను వెంకటేశ్వరరావు పంపిణీ చేస్తానన్నారు. బీటెక్ 70 శాతం ఉత్తీర్ణత సాధించిన పేద విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తారని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పరిశ్రమలు ఏర్పాటు చేసే కంపెనీలు ముందుకు రావడం లేదన్నారు. ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లిపోయాయని విమర్శించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, కాకు మహేష్, పి.వెంగపనాయుడు, పేరేచర్ల సుబ్బారావు, వెంకటాద్రి, ఓ.మాల్యాద్రి, సిహెచ్, వెంకటేశ్వర్లు, చంద్రా వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ





ప్రజాశక్తి-వరికుంటపాడు

ప్రజాశక్తి దినపత్రిక క్యాలెండర్, డైరీలను శనివారం తహశీల్దార్ హమీద్, సబ్ ఇన్‌స్పెక్టర్ బాల మహేంద్ర నాయక్ లు వారివారి కార్యాలయాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై గళం విప్పుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా 'ప్రజాశక్తి' పత్రిక నిలుస్తుందన్నారు. ప్రజాశక్తి యాజమాన్యానికి, విలేకరులకు, పాఠకులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమాల్లో పోలీస్ కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, మండల రిపోర్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

సంక్రాంతికి ప్రత్యేక బస్ సర్వీసులు

ప్రజాశక్తి-కావలి

సంక్రాంతి పండుగ సందర్భంగా ఇతర రాష్ట్రాలు, వివిధ ప్రాంతాల నుండి స్వగ్రామానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీసులను సాధారణ ఛార్జీలతో నడుపుతున్నామని ఎపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. గతంలో పండుగ స్పెషల్ సర్వీసులను 50శాతం అదనపు ఛార్జీతో నడిపేవారమని, ప్రస్తుతం ఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్.ద్వారకాతిరుమలరావు, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సాధారణ ఛార్జీలతో నడపడంతో ప్రత్యేక రాయితీలను కూడా కల్పిస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. రానూ, పోనూ ముందుగా రిజర్వేషన్ చేయించుకున్న వారికి 10 శాతం, వృద్ధులకు 25 శాతం ఛార్జీలో రాయితీ ఇస్తున్నట్లు ఆయన వివరించారు. 9 తేదీ నుండి 12వ తేదీ వరకు కావలికి వచ్చేందుకు, 15నుండి 18వ తేదీ వరకు తిరిగి హైదరాబాద్, బెంగుళూరు తదితర ప్రాంతాలకు వెళ్లేవారి కోసం బస్సులను నడుపుతున్నామని కావున తమ అనుకూల తేదిలలో సీట్లను రిజర్వు చేయించుకోవాలని డిఎం శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

బ్రిడ్జి నిర్మాణ కోసం కొనసాగుతున్న దీక్ష



ప్రజాశక్తి-కోవూరు : కోవూరు చెరువు కలుజుపై బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని గుమ్మళ్లదిబ్బ ప్రజలు కోరారు. శనివారం నాల్గవ రోజు దీక్షలు కొనసాగాయి. దశాబ్ధాల కలను నెరవేర్చుకోవాల్సిన బాధ్యత గుమ్మళ్ల దిబ్బ పాటూరు ప్రజలపై ఉందని రైతు సంఘం నాయకులు గండవరపు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. కోవూరు చెరువు కలుజు ప్రమాదాలకు రహదారిగా ఉందని, ప్రభుత్వం వెంటనే ప్రత్యేక నిధి ఇచ్చి బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరారు. జిల్లా నాయకులు గండవరపు శేషయ్య, బుజ్జయ్య, పెద్దన్న, సోమాగోపాల్, గాదిరాజు సుధయ్య, ఎస్కె బాబు, తన్నీరు శివ, సురేంద్ర, సురేష్, కాలేషా, అప్రోజ్, చాంద్ బాషా, విజయ్ కుమార్, జానకిరామ్, కాలేషా, సురేంద్ర, శ్రీనివాసులు, తదితరులున్నారు.

ఉమామహేష్‌ను విధుల నుంచి తొలగించాలి



ప్రజాశక్తి-కావలి : కావలి మున్సిపాలిటీలో సచివాలయం సెక్రటరీగా పని చేయాల్సిన బొడ్డు ఉమామహేష్ కమిషనర్ ఏజెంట్‌గా, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా అవతారం ఎత్తి, 3వ డివిజన్‌లో పారిశుధ్య కార్మికులకు మస్టర్ వేస్తూ, కార్మికులకు అడ్డమైన పనులు చెబుతూ, వారిని వేధిస్తున్నారని, ఆయనను తక్షణం అక్కడ నుండి తొలగించి, గుమస్తాగా పని చేయించాలని శనివారం ఎఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ కావలి డివిజన్ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు ధర్నానుద్దేశించి మాట్లాడారు. కావలి మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి, ఆఫీసు గుమస్తా శానిటరీ ఇన్‌స్పెక్టర్ అని చెప్పుకుంటున్న బొడ్డు ఉమా మహేష్ అనే వీరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా విధులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని వీరిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి జిల్లా కార్యదర్శి జి.కిషోర్, అధ్యక్షులు ఎండ్లూరి ఆదినారా యణ, గౌరవ అధ్యక్షులు మల్లె అంకయ్య, ఏసుపోగు ప్రభావతి, బి.రాజేష్, ఆర్.వెంకటేశ్వర్లు, గుర్రం వేణు, గుంజి అంకయ్య, మున్సిపల్ కార్మికులు, తదితరులున్నారు.

రాజకీయ దౌర్జన్యానికి దళితులు బలి

ప్రజాశక్తి-బిట్రగుంట

రాష్ట్రంలో రాజకీయ నాయకుల చేతిలో రాజకీయ దౌర్జన్యానికి దళితులు బలైపోతున్నారని బోగోలు మండల అంబేద్కర్ సేవాదళ్ అధ్యక్షుడు బత్తుల రవిచంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళితులు రాజకీయ నాయకుల చేతుల్లో నలిగి పోతున్నారని తెలిపారు. దగదర్తి మండలం ఉలవపాళ్ల పెట్రోల్ బంక్ వద్ద తేజపై జరిగిన దౌర్జన్యాన్ని నిరసిస్తూ నిందితుడిపై 307 కేసు నమోదు చేయాలని దళిత సంఘాలు పిలుపుమేరకు సోమవారం కావలి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమానికి దళితులందరూ పాల్గొనాలన్నారు.

యూరియా విక్రయాలపై రైతాంగం ఆగ్రహం

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో వరి సాగుబడి చేస్తున్న రైతాంగానికి సరిపడా యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, రైతు భరోసా కేంద్రాలకు, సొసైటీ సంఘాలకు నామమాత్రంగా వ్యవసాయ అధికారులు యూరియా బస్తాలను తక్కువగా బహిరంగ మార్కెట్‌కు మాత్రం అధికంగా కేటాయిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్లాక్ మార్కెట్‌లో యూరియా విక్రయాలను వ్యవసాయ అధికారులు అరికట్టి రైతాంగానికి కావాల్సినంత యూరియా సరఫరా చేయాలంటూ కౌలు రైతు, ఎపి రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఒక పథకం ప్రకారం మైనార్టీలకు స్కాలర్‌షిప్‌లను అర్ధాంతరంగా నిలిపి వేసి విద్యకు దూరం చేస్తుందని ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లీం మైనార్టీ వర్గానికి చెందిన విద్యార్థులు నగరంలో భారీ స్థాయిలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరుతూ జిల్లా అధికార యంత్రాంగానికి వినతిపత్రాన్ని అందజేశారు. దగదర్తి మండలం ఉలవపాళ్ల జాతీయ రహదారిలో పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్న దళిత వర్గానికి చెందిన యువకుడిపై అదే ప్రాంతానికి చెందిన వైసిపి నాయకుడి వర్గానికి చెందిన వారు డీజల్ అప్పుగా ఇవ్వలేదన్న కారణంతో విచక్షణా రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ ఘటన పట్ల జిల్లా వ్యాప్తంగా అధికార పార్టీ తప్ప మిగిలిన అన్ని రాజకీయ పార్టీలు తీవ్ర స్థాయిలో నిరసనలు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశాయి. పగలు చదువుకుంటూ రాత్రి సమయంలో పెట్రోల్ బంకులో పనిచేస్తున్న ఆ యువకుడిని దాడి చేసి గాయపరచడమే కాకుండా కులం పేరుతో దూషించడం, ఈ ఘటనకు సంబంధించిన కథనాలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేశాయి. అధికార పార్టీ నాయకులు దళితులపై చేస్తున్న దాడులను నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా వామపక్షాలు చేపట్టాయి. బుచ్చిరెడ్డిపాళెం తహశీల్దార్‌గా పనిచేస్తున్న ఓ మహిళా అధికారిపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తడం. విచారణ చేపట్టిన జిల్లా అధికారులకు సాక్ష్యాలు లభించడంతో ఆ అధికారిని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వ్యులు జారీ చేశారు. మాజీ మంత్రి, ప్రస్తుత వెంకటగిరి శాసనసభ్యులు ప్రభుత్వంపై విమర్శల దాడి ప్రారంభించారు. ఇందుకు ప్రతి చర్యగా పార్టీ అధిష్టానం వెంకటగిరి వైసిపి ఇన్‌ఛార్జిగా నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వ్యులు జారీ చేసింది. ఇటీవల కాలంలో జరిగిన జెడ్‌పి సమావేశం రాష్ట్రంలో తమ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేసిన రూరల్ నియోజకవర్గ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రి పిలిచి మాట్లాడటం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిపోయింది. కందుకూరు, గుంటూరు పట్టణాల్లో టిడిపి నాయకులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్వహించిన పర్యటనలో చోటు చేసుకున్న ఘటనల కారణంగా పలువురు మృత్యువాత పడ్డారు. ఈ ఘటనకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించుకోవడాన్ని నివారిస్తు జిఒ నెంబరు ఒకటి విడుదల చేసింది. ఈ జిఒ నెంబరు ఒకటి విడుదల చేయడాన్ని వ్యతిరేకిస్తూ అధికార పక్షం ఒక్కటి తప్ప మిగిలిన రాజకీయ పార్టీలన్నీ వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శనలు చేపట్టాయి. రాష్ట్రంలోనే సంచలనం కలిగించిన పౌరసరఫరాల కార్యాలయం అవినీతి అక్రమాల కేసులో సిబిఐ అరెస్టు చేసిన అధికారిణి రోజ్‌మాండ్‌ను విచారణ నిమిత్తం డిసెంబర్ 24 నుంచి జనవరి 2వ తేదీ వరకు ఎసిబి అధికారులు కోర్టు నుంచి అనుమతి పొంది విచారణ చేపట్టారు. గతేడాది ఏప్రిల్‌లో జిల్లా కోర్టులో దొంగతనం జరిగి, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసుకు సంబంధించిన సాక్ష్యాలను అపహరించుకోని పోవడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించింది. ఈ కేసు విచారణ బాధ్యతలను సిబిఐ స్వీకరించింది. ఈ నేపథ్యంలో సిబిఐ అధికారులు వేగంగా అడుగులు వేస్తూ పోలీసులను, కోర్టు సిబ్బందిని, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని విచారణ చేపట్టారు.

వీక్షణం